విద్యార్థుల ఉత్తమ భవిష్యత్తుకు దిక్సూచి... మన విద్యా సంస్థలు

చేగువేరా చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి

ఖిలా వరంగల్: చేగువేరా జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ల్యాదల్ల శరత్ పిలుపునిచ్చారు. వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో ఉద్యమనేత చేగువేరా 95వ జయంతి వేడుకలను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భగా ఆయన మాట్లాడుతూ అర్జెంటీనాలో జన్మించిన చేగువేరా.. వైద్య, ఇంజనీరింగ్, విద్యలను అభ్యసించి, ఆనాడు లాటిన్ అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాటం చేశారని గుర్తుచేశారు. ఆయన ఆశయ స్ఫూర్తితో విద్యార్థులు ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో చందన్ రాము, ప్రశాంత్, శేఖర్, ఎండీ.పాషా పాల్గొన్నారు.











ఘనంగా వైద్య, ఆరోగ్య దినోత్సవం

తెలంగాణ ఆవిర్భావం, దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా వైద్య, ఆరోగ్య దినోత్సవాన్ని నగరంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు, అధికారులు మాట్లాడుతూ రాష్ట్రంలో వైద్యరంగంలో గుణాత్మకమైన మార్పులు వచ్చాయని వివరించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. వరంగల్ నగరం హెల్త్‌సిటీగా మారుతోందని అన్నారు.

– సాక్షి నెట్‌వర్క్


మామునూరు: వైద్యులకు బహుమతులు అందజేస్తున్న టీఎస్ఎస్పీ బెటాలియన్ కమాండెంట్ సింధుశర్మ


కరీమాబాద్: గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లు అందజేస్తున్న ఎమ్మెల్యే నరేందర్, వరంగల్ అడిషనల్ కలెక్టర్ అశ్విని, డీఎంహెచ్ఓ వెంకటరమణ


కాశిబుగ్గ: వరంగల్ ప్రభుత్వ ఆయుర్వేద ఆస్పత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న ఆస్పత్రి వైద్యులు



హసన్‌పర్తి: రక్తదానం చేస్తున్న జవాన్లు

కాకతీయ యూనివర్సిటీలో అగ్నిప్రమాదం



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీలో పరిపాలన భవనం ప్రాంతంలోని సెనెట్‌హాల్ భవనం వెనుకభాగంలో ఖాళీ ప్రదేశంలో బుధవారం మధ్యాహ్నం అగ్నిప్రమాదం సంభవించింది. భవనం వెనుక భాగంలో ఖాళీ ప్రదేశంలో ఎండిపోయిన చెట్లు, చెత్తాచెదారం, సెంట్రింగ్ కర్రలు ఉన్నాయి. పలు చోట్ల ఊడ్చిన చెత్తాచెదారం సిబ్బంది తీసుకొచ్చి ఆ ప్రాంతంలోనే పడేస్తుంటారు. అయితే, అగ్నిప్రమాదం ఎలా సంభవించిందనేది చర్చనీయంశంగా మారింది.



ప్రజా సమస్యలు పరిష్కరించాలి

కరీమాబాద్: ప్రజల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి డిమాండ్ చేశారు. గ్రేటర్ వరంగల్ పరిధిలోని 40వ డివిజన్ నానామియాతోటలో ప్రజా సంఘాల పోరాట ఐక్య వేదిక ఆధ్వర్యంలో సమస్యలపై బుధవారం ఇంటింటా సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ కాలనీలో అనేక సమస్యలున్నాయని తెలిపారు. పారిశుద్ధ్యం, వీధిలైట్ల సమస్యతోపాటు పెన్షన్లు రాకపోవడం, ఇళ్ల పట్టాలు, డబుల్ బెడ్రూం ఇళ్లు ఇవ్వలేదని విమర్శించారు. రేషన్ కార్డులు లేక పేదలు ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు.

రక్తదానం మరొకరికి ప్రాణదానం


క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రారంభిస్తున్న మేయర్

కాజీపేట రూరల్: సమాజంలో ఎవరు తయారు చేయలేనిది, సృష్టించలేనిది రక్తం అని, రక్తదానం మరొకరికి ప్రాణదానమని గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి అన్నారు. ప్రపంచ రక్తదాన దినోత్సవాన్ని పురస్కరించుకొని వరంగల్ హంటర్‌రోడ్డులోని మెడికేర్ జనరల్ ఆస్పత్రిలో బుధవారం మెగా రక్తదానం శిబిరం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా క్రిటికల్ కేర్ యూనిట్‌ను ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్లను మేయర్ అందజేశారు.

ప్రభుత్వ పాఠశాల్లోనే నాణ్యమైన విద్య

కాజీపేట రూరల్: ప్రభుత్వ పాఠశాల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు యూనిఫాం, పౌష్టికాహారంతో పాటు కావాల్సిన సదుపాయాలను సర్కారు ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు 47వ డివిజన్ కార్పొరేటర్ సంకు నర్సింగరావు అన్నారు. కాజీపేట బాపూజీనగర్‌లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మన ఊరు – మన బడి కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు అక్షరాభ్యాసంతో పాటు నోట్‌పుస్తకాలను బుధవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు ఆర్ఎల్.మేరీ, పి.వాణి, కరీబ్ హుస్సేన్, 47వ డివిజన్ అధ్యక్షుడు కనకరాజు, నాయకులు కృష్ణ, సదరం మహేష్, భిక్షపతి, కొండేటి సునంద్, శ్రీకాంత్, పరశురాములు పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాల సాధనకు కార్యాచరణ

నయీంనగర్: జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు హనుమకొండ ప్రెస్ క్లబ్‌లో అన్ని యూనియన్ల నేతలు సమన్వయ సమావేశాన్ని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు వేముల నాగరాజు అధ్యక్షతన బుధవారం నిర్వహించారు. ఈమేరకు ప్రత్యేక ఉద్యమ కార్యాచరణ రూపొందించాలని తీర్మానించారు. ఈనెల 17న నగరంలో జరగనున్న పర్యటన సందర్భంగా మంత్రి కేటీఆర్‌ను నివేశన స్థలాల విషయంలో నిలదీయాలని చర్చించారు. టీయూడబ్ల్యూజే (ఐజేయూ) హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజిరెడ్డి, సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచందర్, దుర్గాప్రసాద్, టీయూడబ్ల్యూజే (143) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సుధాకర్, సుభాష్, వరంగల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రవీందర్, ఉమేందర్, ప్రెస్ క్లబ్ కార్యదర్శి సదయ్య, కోశాధికారి అమర్, టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దయాసాగర్, జిల్లా అధ్యక్షుడు టీవీ.రాజు, టీఏజేఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రభాకర్, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆర్‌వీ.ప్రసాద్ పాల్గొన్నారు.

వడదెబ్బతో వృద్ధుడి మృతి



కాశిబుగ్గ: 20వ డివిజన్ కాశిబుగ్గలోని పద్మనగర్‌కు చెందిన బూర్ల రాంచంద్రం (85) వడదెబ్బతో బుధవారం మృతిచెందాడు. ఎండతీవ్రతతో డీహైడ్రేషన్‌కు గురైన రాంచంద్రం స్పృహ తప్పి పడిపోవడంతో కుటుంబ సభ్యులు స్థానిక డాక్టర్‌ను పిలిపించారు. డాక్టర్ వచ్చే చూసే సరికి అతడు చనిపోయాడు.



శ్రీనివాస గురుకుల్‌లో ఉత్తమ ఫలితాలు

కాజీపేట అర్బన్: హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్ ఎదురుగా ఉన్న శ్రీనివాస గురుకుల్ స్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు యాజమాన్యం తెలిపింది. ఐఐటీ, ఒలింపియాడ్, రాష్ట్ర స్థాయి ర్యాంకులతో కార్పొరేట్ స్కూళ్లకు సమానంగా ఫలితాలు సాధిస్తున్నట్లు వివరించారు. 6నుంచి 10వ తరగతి విద్యార్థులకు ఐఐటీ ఫౌండేషన్‌లో ఉత్తమ ఫలితాలు సాధిస్తున్నట్లు తెలిపారు.

అభిజ్ఞ అకాడమీకి ‘నీట్’ ర్యాంకులు



హన్మకొండ అర్బన్: హనుమకొండ హంటర్‌రోడ్డులోని అభిజ్ఞ అకాడమీలో నీట్ శిక్షణ పొందిన వారిలో ముగ్గురు విద్యార్థులు ఉత్తమ ర్యాంకు సాధించారని, మొత్తం 10మంది నీట్‌లో అర్హత సాధించారని అకాడమీ డైరెక్టర్ కోలా ప్రతాప్‌గౌడ్ తెలిపారు. ఈమేరకు సీహెచ్.పవిత్ర (513), కళ్యాణి (431), శివాంజలి (425)ని సత్కరించారు. కార్యక్రమంలో విద్యార్థుల తలిదండ్రులు, అధ్యాపకులు రాంచందర్, శ్రీనివాస్ ఉన్నారు.



ఎడ్యుకేషన్ హబ్‌గా వరంగల్

కాజీపేట అర్బన్: ఎడ్యుకేషన్ హబ్‌గా వరంగల్ నగరం రాణిస్తోంది. నగరంలోని పలు ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులకు ఉత్తమ విద్యను అందిస్తున్నాయి. ఈక్రమంలో జాతీయ, రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షల్లో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారు.

పోటీ పరీక్షలకు నిలయంగా నాగేశ్వరరావు ట్యూషన్స్

పోటీ పరీక్షలకు నిలయంగా నాగేశ్వరరావు ట్యూషన్స్ నిలుస్తోంది. కాజీపేటలో 1988లో నాగేశ్వరరావు ట్యూషన్స్‌ను పి.రాజేంద్రకుమార్ సారథ్యంలో ప్రారంభించారు. 2021, సెప్టెంబర్‌లో వరంగల్‌లోని భారతి డిగ్రీ కళాశాలలో, 2022 ఏప్రిల్‌లో భీమారంలోని అరుణోదయ డిగ్రీ, పీజీ కళాశాలలో ప్రారంభించారు. 2020లో కోవిడ్ నేపథ్యంలో ఆన్‌లైన్ తరగతులను ప్రారంభించారు.

ఫలితాల్లో చైతన్య స్కూల్ సత్తా

పరకాల పట్టణంలోని చైతన్య మోడల్ స్కూల్‌కు చెందిన తస్లీమా.. పదవ తరగతి పరీక్షా ఫలితాల్లో 10జీపీఏ సాధించినట్లు పాఠశాల డైరెక్టర్ నేతిని శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. పరకాల పట్టణంలో ఆహ్లాదకర వాతావరణంలో హాస్టల్ వసతి, సువిశాల తరగతి గదుల్లో తరగతులు నిర్వహిస్తున్నట్లు వివరించారు. బాలబాలికలకు వేర్వేరు హాస్టల్ వసతి ఉందని పేర్కొన్నారు.

మాంటిస్సోరి విద్యార్థుల విజయకేతనం

పది ఫలితాల్లో పాపయ్యపేట చమన్‌లోని మాంటిస్సోరి ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచినట్లు కరస్పాండెంట్ లలితా నర్సింహారెడ్డి తెలిపారు. వందశాతం ఉత్తీర్ణత సాధించినట్లు వివరించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నట్లు పేర్కొన్నారు.

ఫౌండేషన్ విద్యకు ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్

ఫౌండేషన్ విద్యకు కేరాఫ్‌గా హనుమకొండ వందఫీట్ల రోడ్డు, శ్యామల గ్రాండ్ ఎదురుగా ఉన్న ఎలైట్ ఇంటర్నేషనల్ స్కూల్ నిలుస్తోందని పాఠశాల చైర్మన్ మాడుగుల రాజిరెడ్డి, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మాడుగుల హరితరెడ్డి తెలిపారు. కేంబ్రిడ్జి – సీబీఎస్ఈ కరికులం, ఏసీ క్యాంపస్ ప్రత్యేకతలో ఎలైట్ ప్రత్యేకంగా రాణిస్తోందని వారు తెలిపారు.

కోడింగ్ అండ్ ఏఐకు ‘సన్‌షైన్’

పాఠశాల స్థాయిలో కోడింగ్ అండ్ ఏఐని 2వ తరగతి నుంచి ఇంటర్ వరకు విద్యార్థులకు వారానికి రెండు తరగతుల చొప్పున అందజేస్తున్నట్లు సన్‌షైన్ ఇన్‌స్టిట్యూషన్స్ డైరెక్టర్ పి.నరేష్ గుప్త తెలిపారు. మరిన్ని వివరాలకు స్కూల్‌లో లేదా 94412 93699 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

